


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 230 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 17 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# ఎప్పుడూ లేనంతగా..
# ఖైరతాబాద్ గణేశ్‌కు క్రేజ్




**అక్షర విజేత, హైదరాబాద్** మరో రోజులో (మంగళవారం) హైదరాబాద్ మహానగరంలో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. దీనికి సంబంధించి జీహెచ్ఎంసీ.. పోలీసు.. వాటర్ వర్క్స్ విభాగంతో సహా ప్రభుత్వ పెద్దలు సైతం తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు. మంగళవారం జరుగుతున్న నిమజ్జనానికి కాస్త ముందుగానే ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనకార్యక్రమాన్ని పూర్తి చేయాలనన ప్లానింగ్ లో ఉన్నారు. ఈసారి నిమజ్జనం మంగళవారం రావటంతో.. చాలామందికి మంగళవారం నిమజ్జనం చేయకూడదన్న సెంటిమెంట్ ఉంది. దీంతో.. తొమ్మిదో రోజైన ఆదివారమే నిమజ్జనాన్ని చేపట్టారు.

అయితే.. ప్రతి ఏటా ఖైరతాబాద్ గణేశుడి విగ్రహం వద్దకు భారీగా భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది మాత్రం అంతకు రెటింపుగా వస్తున్న భక్తులతో ఆ ప్రాంతం మొత్తం కిక్కిరిసిపోతోంది. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని విధంగా శనివారం నాలుగున్నర లక్షల మంది భక్తులు వస్తే.. ఆదివారం ఏకంగా 6 లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణేశుడ్ని దర్శించుకోవటానికి వచ్చారు. దీంతో.. ఖైరతాబాద్ తో పాటు ఐమ్యాక్స్ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి.

ఒక దశలో.. భక్తులు ఊపిరి ఆడనట్లుగా పరిస్థితులు చోటు చేసుకున్నాయి. అయితే.. పోలీసులు స్పందించి.. వీఐపీ దర్శనాల్ని నిలిపివేయటంతో పాటు.. భక్తులు ఎవరూ రావొద్దన్న ప్రచారాన్ని పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో చేయటంతో మరిన్ని చర్యలు తీసుకోవటంతో పెను ప్రమాదం తప్పినట్లుగా చెప్పాలి. ఈ రోజు (సోమవారం) సైతం ఉదయం నుంచి గణేశుడి దర్శనం లేదని చెబుతున్నా.. చూసేందుకు వేలాదిగా భక్తులు వస్తున్నారు. మహా నిమజ్జనానికి సంబంధించిన కార్యక్రమాన్ని చేపట్టేందుకు.. భారీ ఊరేగింపు కోసం అధికారులు..ఆలయ కమిటీ భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శనం కోసం భక్తులు ఎవరూ రావొద్దని చెబుతున్నా.. వేలాదిగా వస్తున్న పరిస్థితి. దీంతో నిర్వాహకులు.. పోలీసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రేపు (మంగళవారం) ఉదయం 6 గంటలకు శోభాయాత్రను మొదలు పెట్టి.. నిమజ్జనాన్ని పూర్తి చేస్తారు. దీనికి సంబంధించి ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లు సాగుతున్నాయి.

క్రేన్ నెంబరు 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరగనుంది. హైదరాబాద్ మహానగరంలో పెద్ద ఎత్తున వినాయకచవితిని నిర్వహించటం మామూలే అయినా.. ఖైరతాబాద్ గణేశుడికి ప్రత్యేకత ఉంది. 1954లో తొలిసారి ఏర్పాటు చేసినప్పుడు అడుగు ఎత్తున విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అడుగు చొప్పున ఎత్తు పెంచుతూ వచ్చారు. ఈ ఏడాది 70 అడుగుల ఎత్తు.. 28 అడుగుల వెడల్పుతో సప్తముఖ మహాశక్తి మట్టి గణపతిని రూపొందించారు.ఇందుకోసం వెయ్యి సంచుల మట్టి.. 18 టన్నుల ఇనుము.. 2 వేల మీటర్ల నూలు వస్త్రం.. 2 వేల మీటర్ల జూట్ ను వాడారు. ఈ ఏడాది 70 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో 7 తలలు.. 7 సర్పాలు.. రెండు వైపులా ఏడేసి చేతుల చొప్పున.. మొత్తం పద్నాలుగు చేతులతో భారీవిగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గణేశుడికి కుడివైపున 12 అడుగుల ఎత్తుల బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

## వెంకటాపురం మండలంలో గ్రామ గ్రామాన హోరెత్తిన నిమజ్జన కార్యక్రమం



**అక్షర విజేత వెంకటాపురం:** శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా, సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం, మండలంలో నిమజ్జనం ఉత్సవాలు అంగరంగ వైభవంగా, జై గణేశా, జై జై గణేశా అనే నినాదాలతో అనేక గ్రామాల్లో భక్తి రస కార్యక్రమం హోరెత్తించింది. డీ.జే పాటలను పోలీస్ శాఖ నిషేధించడంతో, స్వామివారి ఊరేగింపులో సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాలతో భక్తి రస సాంప్రదాయబద్దంగా స్వామివారి విగ్రహాన్ని ట్రాక్టర్ లలో ప్రతిష్టింపజేసి కోలాటాలు, భజనలు, జై. జై. గణేశ జై గణేశ అంటూ దిక్కులు పిక్కు టిల్లే విధంగా స్వామివారిని స్మరిస్తూ పురవీధులలో స్వామి వారిని ఊరేగించారు. ఈ సందర్భంగా గోదావరి నదులలో, మరియు వెంకటాపురం మండలంలోని నవరాత్రి ఉత్సవ కమిటీలు ఈ సందర్భంగా ఆయా నవరాత్రి ఉత్సవ కమిటీలు అన్నదానాలు, ప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం ముగించుకొని, సాయంత్రం వేళ స్వామివారి ని ట్రాక్టర్లలో ప్రధాన వీధుల్లో ఊరేగింపు చేసుకొని నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్త సోదరిమణులు కోలాటాలతో స్వామివారి ఊరేగింపు వాహనం ముందు కోలాటం వేసి, వెళ్లి రావయ్యా శ్రీ గణపయ్య వచ్చే ఏడాది మళ్లీ కలుద్దాం. పాడి పంటల సక్రమంగా పండాలని , సకల జనులు సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీలు స్వామివారిని వేడుకున్నారు .ప్రధాన వీధులలో ఊరేగింపు సందర్భంగా భక్తులు శుద్ధిజలంతో స్వామివారికి ఆరబోసి పసుపు, కుంకాలు టెంకాయలతో స్వాగతించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవ కమిటీలు స్వామివారి ఇష్టపూర్వకమైన పులిహోర ఇతర ప్రసాదాలను భక్తులకు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.

## యాలాల మండల ప్రధాన రహదారికి మరమత్తులు

**-ఆర్బిన్ కంపెనీ సంస్థ అధినేత బియ్యని శ్రీనివాస్ రెడ్డి**

**-హర్షం వ్యక్తం చేసిన పలు గ్రామ ప్రజలు**



**అక్షర విజేత, తాండూరు** తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామం నుండి మండల కేంద్రము వరకు ఇటీవలే కురిసిన అకాల వర్షాల వల్ల రోడ్లు గుంతలమయంగా మారడం జరిగింది. ప్రమాదకరంగా మారిన ఇట్టి రోడ్లను యుద్ధ ప్రాతిపదికన రోడ్ల పై గుంతలు పూడ్చాలి అని ఆర్ బి ఎల్ కంపెనీ సంస్థ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తన సంస్థ య్నొక్క వాహనం ఉపయోగించి మరమత్తులు చేయించడం జరిగింది.



ఇట్టి కార్యక్రమాన్ని అటు వైపుగా వెళు న్న ప్రయాణికులు, గ్రామస్తులు చూసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## ఆదివాసీల పెద్దల పండుగ (కొత్తల పండగ ) ను సెప్టెంబర్ 19న నిర్వహించాలి



**అక్షర విజేత వెంకటాపురం** వెంకటాపురం మండలంలో ప్రతి సంవత్సరం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా పెద్దల పండుగ(కొత్తల పండగ)ను నిర్వహించడం జరుగుతుంది. .ఈ సంవత్సరం కూడా ఉత్తర కార్తిలోని మొదటి పాదంలో వచ్చే మొదటి గురువారం సెప్టెంబర్ 19న అన్ని గూడాల్లో ఒకే రోజు నిర్వహించాలని వెంకటాపురం ఆదివాసి కులపెద్దలు కొమురం భీం విగ్రహం ప్రాంగణంలో నిర్ణయించారు. ఈకార్యక్రమంలో వెంకటాపురం ఆదివాసి కుల పెద్దలు పాయం నాగేశ్వరావు ,యెట్టి బాబురావు.పాపారావు, పూనెం రమణయ్య మరియు కుల సభ్యులు పాల్గొన్నారు.

# కేశపల్లి రాములు మరణం మాదిగ జాతికి తీరని లోటు

**- కేశపల్లి రాములు మాదిగ సేవలు మరువలేము**

**-ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడూ కేశపల్లి రాములకు నివాళులర్పించిన**

**-ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణమాదిగ సారథ్యంలో జరుగుతున్న దండోరా ఉద్యమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా వికారాబాద్ ప్రాంతంలో దండోర ఉద్యమానికి వెన్నుదన్ను గా నిలిచి ఉద్యమ కార్యచరణలో క్రియాశీలక పాత్ర పోషించి మాదిగ దండోరకు ఎనలేని సేవలందించిన కేశపల్లి రాములు మరణించడం మాదిగ జాతికి తీరని లోటనీ ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం ఉదయం అనారోగ్య కారణంగా మరణించిన గోధుమ గూడ వాసి కేశపల్లి రాములు పార్థివ దేహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి భవిష్యత్తులో దండోరా ఉద్యమం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ, సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, మహేందర్ మాదిగ, శంకర్ మాదిగ, మెట్ల ఆశన్న మాదిగ, జాన్ మాదిగ, చేవెళ్ల ఎమ్మార్పీఎస్ నాయకులు కిష్టయ్య శంకరప్ప మాదిగ స్వామి దాస్ మాదిగ ప్రకాష్ మాదిగ, సుభాష్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు రాములు జంగయ్య సుభాష్ మాదిగ, మహిళా నాయకురాలు అన్నపూర్ణ, సీనియర్ నాయకులు బాబురావు మాదిగ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాదిగ రవికుమార్ మాదిగ సీనియర్ దళిత నాయకులు సిరిపురం సీఎం నర్సింలను బంటురం ఎంఆర్పిఎస్ నాయకులు భరత్ బాబురావు శ్రీను నాయక్ తదితరులు అంత్యక్రియలకు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వినాయకుని లడ్డు పవిత్రమైనది

**-9 రోజులు భక్తులచే పూజలు అందుకున్న వినాయకుని లడ్డు**

**-వేలం పాటలో పాల్గొని వినాయకుని లడ్డూను దక్కించుకున్న చిగుర్లపల్లి బందయ్య**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడు పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని వినాయకుని లడ్డు వేలంపాటలో గుడు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిగుర్లపల్లి నర్సయ్య కుమారుడు చిగుర్లపల్లి బందయ్య పాల్గొని 23 వేల రూపాయలకు వినాయకుని లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గుడు పల్లి గ్రామానికి చెందిన ప్రజలు చిగుర్లపల్లి బందయ్యను శాలువాతో సన్మానించి, లడ్డూను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా లడ్డును వేలం పాటలు దక్కించుకున్న చిగుర్లపల్లి బందయ్య మాట్లాడుతూ, వినాయకుని లడ్డు నాకు దక్కడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. గ్రామంలోని ఎంతోమంది వేలంపాటలో పాల్గొన్నారని, అందులో నాకు 9 రోజుల నుండి పూజలు అందుకున్న వినాయకుని లడ్డు నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని



వినాయకున్ని మనసారా కోరుకున్నానని అన్నారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలో తానంచర్ల గ్రామంలో సోమవారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఈ సంవత్సరం అంతా సుఖసంతోషాలతో ఉండాలని రైతులకు అధిక పంటలు సమృద్ధిగా పండాలని గణనాధుని ఆశీస్సులు రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గణపతి నిర్వహణ సభ్యులు ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా అందరూ ఇక్కడ పాల్గొని ఈ నవరాత్రి ఉత్సవాలు చాలా అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి దేవునికి పూజలు నిర్వహిస్తారు. నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు మహిళలతో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయల మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు రామడుగు అచ్యుతురావు గడ్డం వెంకన్న మాజీ జెడ్పిటిసి మాణిక్యం మాజీ సర్పంచి శ్వేతా ముఖేష్ పేపర్ శ్రీను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ది బాలిక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం!!





**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీ సిద్ధి బాలక యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహమును నిమజ్జనానికి తరలించారు. కోదండరామస్వామి దేవాలయం నుండి ప్రధాన వీధుల మీదుగా శోభయాత్రను తరలించారు. అంతకుముందు గణపతి నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మరియు స్థానిక శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, స్థానిక గ్రామ మాజీ వార్డు సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ది బాలక యూత్ సభ్యులు రాజిపేట ఓంకార్, రాజిపేట రేవంత్, రాజిపేట ప్రశాంత్, గొట్టిముక్ల హరి కృష్ణ, కములయ్య గారి నాగరాజు, ఉప్పల శశాంక్, రాజిపేట ఆదిత్య, దేవన బోయిన గౌతమ్, రాజిపేట రాఘవేంద్ర, రుస్తుంపేట గౌతమ్, రాజిపేట శివతేజ, రాజి పేట సాత్విక్, దేవన బోయిన ఆదిత్య, ఉప్పల శ్రావణి, రుస్తుంపేట గాయత్రి, రుస్తుంపేట స్వాతి, దేవన బోయిన తేజస్విని, గొల్లరిత్విక, దేవన బోయిన హరిప్రియ, రుస్తుంపేట అవంతిక , రుస్తుంపేట అనన్య, రాజిపేటధాత్రి, రాజిపేట మైత్రి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు సిద్దిపేటలో పర్యటన



**అక్షర విజేత సిద్దిపేట** వార్డులలో ఎ ఈ అన్వేష్ రెడ్డి తో తిరుగుతూ రానున్న రోజులలో బొడ్డెమ్మ మరియు బతుకమ్మ పండుగ దృష్టిలో పెట్టుకొని పర్యటించాడు.

ఎర్ర చెరువు కట్టపై ఆడపడుచులకు బొడ్డెమ్మ మరియు బతుకమ్మ తీసుకువచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా రీలింగ్స్ మరియు కట్టకు ఇరువైపులా లైటింగ్స్ ఏర్పాటు చేయాలని మరియు చెత్తాచెదారం గడ్డి పిచ్చి చెట్లు ఏం లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించడం జరిగింది.

రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీల సమస్యలు గాని పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు ఆదేశించడం జరిగింది.

# తొట్ల కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య



**అక్షర విజేత ధరూర్** ధరూర్ మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం సోదరుడు శ్రీకాంత్ కుమారుడి తొట్లే నామకరణ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య హాజరైన్నారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, ధర్మారావు, డి.ఆర్.శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, ఆనంద్ గౌడ్, పెదొడ్డి రామకృష్ణ, కుర్వ పల్లి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు

# సీసము

**అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి**

**ఆటవెలది**

పల్లెటూళ్ళను వీడి, పట్నాలకై ప్రజల్
తరలి వెళ్ళుచునుండ దండి గాను

అక్కచెల్లి పిలుపు లెక్కడ గనరావు
పట్న మందు బతుక పాట్లు మిగులు

తల్లి కాచువిధము పల్లెజూచును గాని
నానావెతల్ గల్గు నగరమందు

పనులెన్ని జేసినా పైసలు మిగులక
పడుదురు చింతలు వదల లేక



పల్లె లోన దొరుకు పరమాప్త బంధముల్
కంటిచూపు మేర కానరావు
పల్లెసీమలన్ని పలుచనయ్యెను గదా
నిఖిల జగములేలు నీలకంఠ

బండి మల్లికార్జున్
వికారాబాద్

# మహాదేవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం.!!

**-అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు కంలయ్య గారి శ్రీకాంత్ ముదిరాజ్.**

**-ప్రారంభికులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బామహేష్ గుప్తా.**



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందర శ్రీ మహాదేవ్ యూత్ ఆధ్వర్యంలో, మహాదేవ యూత్ సభ్యులు కములయ్య గారి శ్రీకాంత్ ముదిరాజ్ అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శివంపేట మండల సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహాదేవ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు తాజా మాజీ గ్రామ వార్డు సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకురాలి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి పట్టణం 12 వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు రాములమ్మ (మాజీ సర్పంచ్ నారాయణ భార్య) మృతి చెందింది విషయాన్ని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే ఆమె అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను ఏనాటికి మరువదని నాయకులు కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి వారిని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, భాషా నాయక్ నక్క రాములు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మండల టిఆర్ఎస్ పార్టీనాయకులు.!!

**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ కి జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు మన్సూర్ భాయ్ యువసేన సభ్యులు మన్సూర్ బాయ్ కిజన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మన్సూర్ బాయ్ యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. జన్మదిన కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మన్సూర్ భాయ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం



**అక్షర విజేత కొండపాక** తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుడిని సోమవారం నిమజ్జనం చేశారు. కొండపాక మండలం సిరసన గండ్ల గ్రామంలో యువ చైతన్య మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గత 40 సంవత్సరాల నుంచి నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తున్నారు. సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలు చేసిన లడ్డును వేలం వేయగా గ్రామానికి చెందిన నందాల సుధాకర్ కు రూ 37,116 రూపాయలు పలికింది. ఈ సందర్భంగా ఆయనకు మిత్రమండలి అధ్యక్షుడు చెంది ఆంజనేయులు లడ్డును అందజేశారు. అలంకరించిన వాహనంలో వినాయకుడిని ఊరేగించి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

**అక్షరవిజేత షాబాద్ :** రుద్రారం గ్రామానికి చెందిన ఇబ్రహీం (32) ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు స్నేహితులతో చందన్ వెళ్ళి గ్రామ పరిడిలోని కల్వారేట్ వాగు లో వినాయకుడిని నిమజ్జనం చేసిన తర్వాత అదే వాగులో కొద్ది దూరం లోని చెక్ డ్యామ్ వద్దకు స్నానానికి వెళ్ళి అందులోనే చనిపోయి ఈ రోజు ఉదయం మృతదేహాన్ని వెలికి తీసినారు.ఇట్టి విషయం పై షాబాద్ పోలీసు వారు కేసు రిజిస్టర్ చేసి విచారణ జరుపుతున్నారు. పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహమును బందువులకు అప్పగించనైనది.



# విఘ్నేశ్వరుని పూజిస్తే ప్రజల కష్టాలు తొలగిపోతాయి

**-వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** విగ్నేశ్వరుని పూజిస్తే ప్రజల కష్టాలు తొలగిపోతాయని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ వార్డులలో వెలసిన విగ్నేశ్వరుల దగ్గరకు వెళ్లి విఘ్నేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుని వికారాబాద్ జిల్లా ప్రజల కష్టాలు తొలగిపోవాలని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రాములు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకుడు దేవదాసు, మండల నాయకుడు పడిగళ్ళ అశోక్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, యువ నాయకుడు సుభాన్ రెడ్డి, షఫీ, మోముల రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండగలు మతసామరస్యానికి ప్రతీకలు

**-వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి** మన సంస్కృతికి సాంప్రదాయాలకు ఆనవాలైన పండగలు మతసామరస్యానికి ప్రతీకలని పండగలు నిర్వహించుకోవడం వల్ల మనుషుల మధ్య ఐక్యత నెలకొంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే "మిలాద్ ఉన్ నబి" సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని గాంధీచౌక్ లో గల మహమ్మదీయ మసీదులో చేపట్టిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించి ఆయన త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అబ్బుభాకర్ బీన్ మహమ్మద్, అబ్బు ఖాసిం, తస్లీమ్,అస్లాబీన్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు సుమిత్ర యాదగిరి ఎల్ఐసి కృష్ణ భాషా నాయక్ నక్క రాములు లక్ష్మీ రవి యాదవ్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతీఫ్ సూరి రాజబాబు రాజసింహారెడ్డి అయూబ్ ఖాన్ ఏఆర్ గౌడ్ చుక్క రాజు కూరగాయల రవి రంజిత్ రఘు యాదవ్ వసీం ఇర్ఫాన్ సమీర్ సోమేర్ అస్లాం ముఖిద్ పజిల్ జాంగిర్ షేక్ బషీర్ మోహన్ రాజ్ రాజు నరేష్ సాగర్ శ్రీశైలం నావల్ నా బిల్ కొమ్ముటిల్లు పి వెంకటేష్ గజ్జల విజయ్ తాడిపర్తి ఉదయ్ ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొంటున్నారు.

# తంబలి నర్సింలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**-తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని కొంతాన్ పల్లి గ్రామంలో తంబలి నర్సింలు కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందుబాటులో లేకపోవడం పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యుల చే 5000 రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల సంధ్యారాణి శివకుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, మాజీ వార్డు సభ్యులు గుండు శంకర్, ఉప్పరి వెంకటేష్, బాలేష్, నందు, శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటేష్, ఎల్లయ్య, నర్సింలు మరియు గ్రామస్తులు ప బ్బామహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ గూడ లో లారీ ఆక్సిడెంట్ లో వ్యక్తి మృతి

**అక్షరవిజేత,షాబాద్ :** నాగర్ గూడలో లారీ ఆక్సిడెంట్ లో వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ మండలంలో చోటు చేసుకుంది. సోమవారం ఉదయం 7 30 గంటలకు నాగర్ గూడ గ్రామానికి చెందిన ఎర్రవల్లి లింగయ్య నగర్ గూడ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా లారీ నెం టీజీ 06 టీ 1234 గలది షాద్ నగర్ నుండి చేవెళ్ళ వైపు వెళ్తూ, అతి వేగంగా అజాగ్రత్తగా రోడ్డు దాటుతున్న ఎర్రవల్లి లింగయ్య గుద్దింది, వెంటనే ఎర్రవల్లి లింగయ్య హైదరాబాద్ లో గల కేర్ ఆసుపత్రి కి తరలించగ, అక్కడ్ డ్యూటి డాక్టర్లు ఎర్రవల్లి లింగయ్య చనిపోయినాడు అని చెప్పినారు. లారీ నడిపిన వ్యక్తి పేరు తాండ్య గోవింద్ తండ్రి కయ్య నాయక్ వయస్సు (33 )కులం ఎస్టీ నివాసం: మాచారం గ్రామం, బాలనగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా అని తెలిసింది.



# హజ్రత్ షేక్ షాబుద్దీన్ తుర్కీ జాతర ఉత్సవాల ఆహ్వానం మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు



**అక్షర విజేత జహీరాబాద్** శేకపూర్ గ్రామంలోని చరిత్రాత్మక నేపథ్యం కలిగిన హాజరత్ షేక్ శహబొద్దిన్ తుర్కీ ఈ నెల 19, 20 నాడు జరిగే ఉర్సు ఉత్సవాల్లో హాజరు కావాలని కోరుతూ నేడు తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ను కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందించిన ట్రైడెంట్ పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యఫై మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అజిమోద్దీన్ బృందం. ఆహ్వానాన్ని అందుకున్న మాజీ మంత్రి హరిష్ రావు తప్పకుండా హాజరవుతనని తెలిపారు. వారితో జహీరాబాద్ డివిజన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గడ్డమీది విజేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మహేబూబ్ ఖాన్, గౌసోద్దీన్ బాల్కి వాలే, కోడ్పుల్ షేక్ అహేమద్, మసుల్దార్ గౌసోద్దీన్, కుసంగి వాలే షేక్ అహేమద్, పవన్ రెడ్డి, మొహమ్మద్ సైపుద్దీన్, డ్రైవర్ మొయినోద్దీన్, సదర్ శహబొద్దిన్, మొహమ్మద్ సాజిద్ బాల్ నగర్ తదితరులు పాల్గొన్నారు.

# 1లక్ష 25 వేలు పలికిన వేదాంత భజన మందిరం లడ్డు

**- లడ్డూను దక్కించుకున్న కొత్తూరి సందీప్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని లడ్డూను భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూ వేలంపాట కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కేంద్రం బొడ్రాయి బజార్ కు చెందిన కొత్తూరు సందీప్ లక్ష ఇరవై వేల రూపాయలకు లడ్డును సోమవారం వేలం పాటలో దక్కించుకున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా, ఘనంగా నిర్వహించుకోవడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్ మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరి రాఘవాచార్యులు భానుపురి ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజు రుక్మారావు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు భానుపురి ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ మందిర్ గణేష్ నిమజ్జనం



**అక్షర విజేత మోమిన్ పేట్ ప్రతినిధి** మోమిన్ పెట్ గ్రామ హనుమాన్ మందిర్ లోని వినాయక తొమ్మిది రోజులు పూజలు అందుకొని విఘ్నేశ్వరుని గంగాదేవి దగ్గరకు చేర్చడానికి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు ఆదివారం మోమిన్పేట్ మండల్ హనుమాన్ మందిర్ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని తో పాటు పలు వినాయకులను ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా గణనాథులను తొమ్మిది రోజులు పూజలు అందుకొని గంగాదేవి వాడికి చేర్చి భాజా భజంత్రీలతో భజనలతో కోలాటాలు చేసుకుంటూ ఘనంగా వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ఒకే ఐక్యతతో కలిసి పెద్దలు చిన్నలు సంతోషంగా భోజనం జరిపారు పోలీస్ సిబ్బంది వినాయక నిమజ్జనానికి సిఐ పోలీసులు బందోబస్తు నిర్వహించారు తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి ఆర్.ఐ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణనాథుడి లడ్డు వేలం పాటను దక్కించుకున్న మాలి దేవీ రాంసింగ్ దంపతులు

**- రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వర్యంలో**

**- గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు**



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ బజార్ సునార్ సంఘం గోల్డ్ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నవరాత్రులు మండపంలో గణనాథుడు పూజలను అందుకున్నారు.విగ్రహని అందజేసిన దాత మాలి ప్రతాప్ సింగ్ అన్నమ్మ దంపతులు,ఎల్లప్పుడూ వ్యాపారాలతో రద్దీగా ఉండే రామ విలాస్ బజార్ లో ప్రతి సంవత్సరం లడ్డు పాట రసవతారంగా జరుగుతుంది.అలాగే ఈ సారి జరిగిన లడ్డు వేలం పాటలో మాలి దేవి రాంసింగ్ తనయుడు జగదీశ్వర్ కుటుంబ సభ్యులు 22116/ రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు.మౌర్య స్వామి దంపతులు మరో చిన్న లడ్డును 5516/ రూపాయలకు,కత్రి శ్వేత దంపతులు 2216/ రూపాయలకు లడ్డూ,రాంపురం ఎల్ఐసి కృష్ణ హుండీ పాట 6616/ రూపాయలకు దక్కించుకున్నారు.విఘ్నేశ్వరుని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాధుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలో లాభపెక్ష కలిగి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుంది.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వరంలోని మండప గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు అనేది ఉంటుంది.అలాగే అన్నదానం నిర్వహణ కూడా ఎంతో హాట్టహాసంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.నవరాత్రులు యువకులు గణనాధుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడంతో పాటు ప్రతి పూజ కార్యక్రమంలో ప్రత్యేక భక్తీశ్రద్ధలను చూపించారు.డప్పు వాయిద్యాలతో,ఆటపాటల నవృత్యాల నడుమ గణనాధుని భక్తి శ్రద్ధలతో మళ్లీ రా గణనాథుడు అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ అధ్యక్షులు మాలి బాలాజీ,సునార్ సంఘం గౌరవ అధ్యక్షులు మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్,మాలి చరణ్,మాలి గణేష్,మునవర్ నాగేశ్వరావు,మాండన్ కరణ్ సింగ్,గోగునాథ్ గోపి,గోగునాద్ దోలత్ రామ్,మాలి విజయ్,తునగర్ సైదుల్,మౌర్య రాంకిషన్,రునావల్ వీరన్న,గణేష్,కళ్యాణ్, రాజు, పరమేష్,చిన్న,స్వామి,అరవింద్,యాకు,సందీప్,అనిల్,నరేష్,చింటూ, తునిగర్ గోపి,మునావర్ అనిల్,బట్టి సంజయ్,జస్వంత్,సాయి తేజ,సునీల్,వీరన్న, విజయ్,మహేందర్,సురేష్,యాకుబ్,శేషు,అశోక్,జగదీష్,విజయ్,వీరన్న, కిషోర్,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా పోలీసు.. శోబాయాత్ర జాగ్రత్తలు తీసుకోవాలి

**-గణేష్ శోబాయాత్ర, నిమర్జనం కు పటిష్ట పోలీసు బందోబస్తు.**

**-బందోబస్తుకు 900 మంది పోలీసు సిబ్బంది, 180 మంది ట్రైనీ కానిస్టేబుల్స్, క్యాడెట్స్.**

**- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** అదనపు ఎస్పీ లు ఇద్దరు, డీస్పీ లు 4 గురు, 25 మంది ఇన్స్పెక్టర్ లు, 50 మంది ఎస్సై లు, ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లు 150 మంది, కానిస్టేబుల్, హోంగార్డ్స్ 400, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా సిబ్బంది 40 మంది.

**జిల్లాలో ముఖ్యమైన నిమజ్జన ప్రాంతాలు:**

సూర్యాపేట పట్టణంలో సద్దల చెరువు, కోదాడ లో పెద్ద చెరువు, అనంతగిరి లో పాలేరు వాగు, మట్టపల్లి బ్రిడ్జ్, నేరేడుచర్ల లో చల్లపల్లి వద్ద మూసి రివర్, సూర్యాపేట రూరల్ లో మూసి ప్రాజెక్ట్, చింతలపాలెం లో బగ్గమాదారం పుష్కర గాట్, పాలకవీడు లో మహంకాళి గూడెం పుష్కర గాట్, దీనితో పాటుగా జిల్లా వ్యాప్తంగా స్థానిక చెరువులు గుర్తించడం జరిగినది.

**అధికారులు చూపిన ప్రదేశాల్లో నిమర్జనం చేసుకోవాలి.**

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని విగ్రహాలను సోమవారం రోజున నిమర్జనం పూర్తి చేసుకోవాలి. పటిష్ట భద్రత ఉంటుంది. సీసీ కెమెరాలు, వీడియో గ్రఫి, ఫోటో గ్రాఫి చేయడం జరిగినది. మంచినీటి కోసం ఉపయోగించే కాల్వల్లో నిమర్జనం చేయవద్దు. యువత సమన్వయంతో ఉండాలి, పోటీలు పెట్టుకుని ప్రమాదాల బారిన పడవద్దు, ఎవ్వరూ కూడా గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దు. నిమజ్జన సమయంలో విగ్రహాల తరలింపు ఆలస్యం చేయొద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగించదు. భక్తులు ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలి. అధికారుల ఆదేశాలను, పోలీసు సూచనలను పాటిస్తూ సహకరించాలి. పోలీసు వారికి సహకరిస్తూ నిమర్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలి.

ఊరేగింపు ఉత్సవాలకు ఉపయోగించే వాహనాలు పూర్తి కండిషన్లో ఉండాలని డ్రైవర్ జాగ్రత్తలు పాటించాలని పిల్లలను వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దని హెచ్చరించారు. మద్యం తాగి ఇతరులకు అసౌకర్యం కల్పించవద్దు, వికృతమైన సినిమా పాటులు పెట్టీ డ్యాన్స్ లు చేయొద్దు, భక్తి పాటలతో ఊరేగింపు నిర్వహించాలి, డీజే లు పెట్టవద్దు, భనాసంచా పెల్చవద్దు, హాస్పటల్, మసీదులు, చర్చీలు, స్కూల్స్, వృద్ద ఆశ్రమాలు ఉన్న చోట శబ్దాలు చేయవద్దు అన్నారు. సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఉత్సవం చేసుకోవాలి, మనోభావాలను గౌరవించాలి అని అన్నారు.

# బాలాజీ బంజారా యూత్ అసోసియేషన్ గణపతి లడ్డు వేలం పాట

**-గణపతి లడ్డు 1,53000 వేలకు వేలం**

**-బానోత్ రంగమ్మ & లక్ష్మణ్ నాయక్ (మాజీ ఎంపిటిసి)**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** రాయపర్తి మండల బాలాజీ తండా గ్రామంలో బాలాజీ బంజారా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాధుని లడ్డు వేలంపాట నిర్వహించారు. యూత్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ...ఉదయం, సాయంత్రం విఘ్నేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించి,నైవేద్యం సమర్పించి పాడిపంటలు చల్లగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు మండపం నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని లడ్డూ వేలం పాట విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఐదు సంవత్సరాలుగా ఘనంగా జరపడం జరుగుతుందని అని అన్నారు. యూత్ ఆధ్వర్యంలో గణపతి లడ్డు వేలం పాట 1,53,000 వేలకు మొట్టమొదటిసారిగా పాడిన బానోతు రంగమ్మ & లక్ష్మణ్ నాయక్(మాజీ ఎంపీటీసీ) వారి కుటుంబ సభ్యులు బానోతు క్రాంతి నాయక్, మమత, బానోద్ విక్రాంత్ మరియు వారి కుటుంబ సభ్యులు గత రెండు సంవత్సరాలు కూడా వేలం పాటలో పాల్గొని లడ్డు తీసుకోవడం,అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గణపతి లడ్డు వేలం పాట పాడి తీసుకోవడం జరిగిందని అన్నారు.గణపతి లడ్డు వేలం పాటకి సహకరించిన ప్రతి ఒక్కరికీ మండపం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ బాబు నాయక్, బానోత్ శ్రీనివాస్, బానోత్ సోమ్లు నాయక్, బానోత్ జనార్ధన్, గూగుల్ టప్పయ్య, మరియు యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విధి ఆడే వింత నాటకంలో ప్రతి ఒక్కరు పావులే.!

**-భార్యపిల్లలు దూరం..ఒంటరిగా మిగిలిపోయిన వ్యక్తి.**

**-అక్కున చేర్చుకున్న ఎఫ్.సిఎన్.ఫౌండేషన్ సంస్థ.**

**-వ్యవస్థాపక నిర్వాహకులకు జీవితాంతం రుణపడి ఉంటాను.**

**-కట్టంగూర్ అనిల్ కుమార్.!**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మనిషికి ఎంతమంది ఉన్నా ఒంటరిగానే ఉన్నట్లు ఉంటారు,ఎందుకంటే అయిన వాళ్ళు, కుటుంబ సభ్యులు కాదనుకుంటే ఇక ఈ భూమ్మీద ఎవరైనా ఒంటరే అనేది కొన్ని సంఘటనలు, సందర్భాలు గుర్తుచేస్తుంటాయి.ఇందుకు ఉదాహరణే కట్టంగూర్ అనిల్ కుమార్ వృధ..ఎఫ్.సిఎన్.ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు మీడియాకు అందించిన వివరాల ప్రకారం,,,హైదరాబాద్ నగరం మొంజా మార్కెట్ హౌజింగ్ బోర్డు కాలనిలో నివాసం ఉంటున్న కట్టంగూర్ అనిల్ కుమార్ చిన్నతనంలోనే అతని తల్లిదండ్రులకు దూరమై,ఎన్నో ఒడిదుడుకులను అడ్డంకులను ఎదుర్కొని తనకు తాను పోషించుకోవడానికి చాలా చోట్ల వివిధ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ కుటుంబంతో జీవనం నెత్తుకొస్తున్నాడు..ఇందులో భాగంగా బహుళ జాతి సంస్థ అనే కంపెనీలో ఉద్యోగంలో చేరి జీవితాన్ని గడుపుతున్నాడు. ఇంతలోనే(2015)లో విధి వైపరీత్యమో లేక ఇతని ఆర్థిక పరిస్థితులో గాని హఠాత్తుగా పక్షవాతానికి గురి కావడం,అంతలోనే ఆర్థికంగా ఇబ్బందులు,వీటికి తోడు కడవరకు ఉంటానని కట్టుకున్న భార్య,పిల్లలు కూడా వదిలేసి వెళ్లడంతో అనాధగా మారాడు.స్నేహితుల సహాయంతో జీవితం కొనసాగిస్తున్న కాలంలో అనుకోకుండా మరో తుఫాన్ లాంటి ఎదురుదెబ్బ రోడ్డు ప్రమాదం( యాక్సిడెంట్)కు గురి కావడంతో కాలుకు గాయం అయ్యింది. ముందే షుగర్ వ్యాధి,దీనికి జతగా యాక్సిడెంట్ ప్రమాదంతో గాయం మానక కోలుకోలేని దెబ్బతో నడవలేని స్థితిలో ఉన్న అనిల్ కుమార్,అతని స్నేహితుల ద్వారా తెలుసుకుని బుధవారం రాత్రి షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధి,బైపాస్ వద్ద ఉన్న ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్స్ ఇన్ నీడ్ ఆశ్రమం వద్దకు రావడం జరిగిందని,వ్యవస్థాపకులు,నిర్వాహకులు డాక్టర్ గీత థామస్ రెడ్డి దంపతులు అనిల్ కుమార్ ను చేర్చుకోవడం జరిగిందని "అక్షరవిజేత న్యూస్. " మీడియాకు తెలిపారు... స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గీతా థామస్ రెడ్డి దంపతులకు,నిర్వాహకులకు, సిబ్బందికి ఈ సందర్భంగా అనిల్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు...

# లడ్డు వేలం పాట పాడాడు

**-తన స్నేహితుడితో డాన్స్ ఆడాడు**

**-ఇంటికి వెళ్లిపోయాక మరణించాడు**





**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్ర నగర్ నియోజకవర్గ మణికొండ మున్సిపాలిటీ అల్కాపూరి కాలనీలో విషాదం చోటు చేసుకుంది. అల్కాపూరి టౌన్ షిఫ్ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాటలో పాల్గొన్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ ఆకస్మిక మరణం అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. దాదాపు రూ.15 లక్షల 75 వేల వరకు శ్యామ్ లడ్డు వేలం పాట పాడారు. ఆపై గణనాథుడి మండపం వద్ద నృత్యాలు చేస్తూ ఎంజాయ్ చేశాడు. అయితే ఆ తరువాత శ్యామ్ ప్రసాద్ గుండె పోటుతో మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.నిన్న (ఆదివారం) రాత్రి అల్కాపూరి టౌన్ షిఫ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగిన లడ్డు వేలం పాటలో శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నాడు. గణనాథుడి మండపం వద్ద చాలా సేపు నృత్యాలు చేశారు. లడ్డు కైవసం చేసుకున్న తన స్నేహితుడి ముందు తీన్ మార్ స్టేప్పులు వేశాడు. కానీ ఇంటికి వెళ్లే సరికి శ్యామ్ హఠాత్తుగా కుప్పకూలిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా ఫలితం లేకుండా పోయింది. గుండెపోటు రావడంతో శ్యాం ప్రసాద్ గుండె పోటు రావడంతో శ్యామ్ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్యామ్ మృతితో కాలనీ వాసులు విషాదంలో మునిగిపోయారు.

# అల్కాపురి లో రికార్డు స్థాయిలో పలికిన లడ్డు

## -వేలం పాటలో 16 లక్షల కు లడ్డు కైవసం చేసుకున్న ప్రణీత్ బిల్డర్ అధినేత సురేష్





**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ అల్కాపురి టౌన్ షిప్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ లడ్డూ రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం తనకు తాను పోటీ పడుతూ వేలంపాటలో ముందంజలో ఉండే ప్రణీత్ బిల్డర్ కాన్సెప్ట్ డెవలపర్ అధినేత సురేష్ కైవసం చేసుకున్నారు గణపతి లడ్డూ వేలం పాటలో అత్యంత ధర పలికింది.ప్రణీత్ అధినేత సురేష్ హోరా హోరిగా సాగిన లడ్డు వేలం పాటలో.. రూ.16 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో లడ్డును సొంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లప్పుడూ ఆ గణనాథుని ఆశీస్సులు మా కుటుంబం పై మణికొండ ప్రజల పట్ల ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని ప్రణీత్ బిల్డర్ సురేష్ కుమారుడు అన్నారు.ప్రతి సంవత్సరం లడ్డు వేలం పాటలు పాల్గొంటున్నాము

గత సంవత్సరం కూడా లడ్డును కైవసం చేసుకున్నాం ఈసారి కూడా గణనాధుని అనుగ్రహంతో లడ్డును కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇప్పటివరకు జరిగిన వేలంపాటల్లో ఇదే అత్యధిక ధర... గతేడాది రూ.10. లక్షలు పలికింది. ఈ కార్యక్రమంలో అల్కాపురి టౌన్షిప్ వాసులు స్థానికులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. రేవంత్ చూపు 'అధినేత' వైపే.. 'కుట్ర' నిజమైతే కష్టమే !

# కన్నెముల గణపతిని దర్శించుకున్న అక్షర విజేత న్యూస్ రిపోర్టర్ దేవేందర్



**అక్షర విజేత తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా తోరూర్ పట్టణ కేంద్రంలోని కన్నెముల గణపతి పూజలో పాల్గొని విఘ్నేశ్వర స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించి,నైవేద్యం సమర్పించి పాడిపంటలు చల్లగా ఉండాలని, గ్రామ ప్రజలు, అక్షర విజేత న్యూస్ యజమాన్యం, రిపోర్టర్స్ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లవేళలా యజమాన్యానికి సహకరిస్తూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని కోరుకున్నట్లు అక్షర విజేత న్యూస్ మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పల్లె శైలజ ,దేవేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి మండపం నిర్వాహకులు, యూత్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి శోభ యాత్ర సందర్భంగా అన్న ప్రసాదం





**అక్షరవిజేత,గాంధారి:** గణపతి నవరాత్రులు పురస్కరించుకొని గణపతి శోభయాత్ర సందర్భంగా ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా మహా అన్నదానం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఎస్ ఎస్ సి 1993-1994 బ్యాచ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సుమారు 8 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేశ్ పాండే రవి నేరాల సంతోష్ జింగుర్ హనుమాన్లు ఆంజనేయులు రెడ్డి సాయిలు ,తాటి భైరవ ప్రసాద్ తూర్పు వెంకటరాజు వడ్ల వెంకటి ధరుభస్తూ రవి కమ్మరి సంజీవులు కమ్మరి సురేష్ రాజేంద్రప్రసాద్ గాండ్ల కాశీరాం సాయిలు దేమి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# పురపాలక సంఘము ,సూర్యాపేట నందు నవరాత్రులు పూజలు అందుకున్న



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** వినాయకునికి నిమజ్జనము సందర్భంగా ప్రేత్యేక పూజలు చేసి నిమజ్జనం చేయుట జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, ఇ. ఇ.కిరణ్ ,డీ.ఇ. సత్యారావు, మున్సిపల్ సిబ్బంది సీనియర్ అస్సిటెంట్లు నాగయ్య ,ఎస్ . మాధవి ,రామారావు ఎం.డి. గౌసుద్దీన్, ఎస్. ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్ ,

యాదగిరి ,శంకర్ ,రంజిత్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# గణనాధుని ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట పట్టణంలోని స్థానిక 9వ వార్డులో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని మండపాలను సందర్శించి గణనాధుని ఆశీస్సులు తీసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తో పాటు సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ మతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్లి వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# తాండూర్ మున్సిపల్ కార్మికులు జీతాలు కలకలం 5సం" అందని జీతాలు ?

**-పెట్రోల్ బాటిల్ తో ఇద్దరు కార్మికుల నిరసన**



**అక్షర విజేత, తాండూరు** తాండ్ర పట్టణంలోని మున్సిపల్ కార్మికులుగా గత ఐదు సంవత్సరాల నుంచి ఔట్సోర్సింగ్ వారిలోని పారిశుధ్య కార్మికులకు ఇద్దరికీ జీతాలు ఇవ్వక అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని

దీంతో విసిగిపోయిన పారిశుద్ధ కార్మికులు పెట్రోల్ బాటిల్ తీసుకొని వచ్చి అధికారుల ముందు ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన తాండూర్ మున్సిపల్ పాలిటీ లో చోటుచేసుకుంది మున్సిపల్ పరిధిలో ఔట్సోర్సింగ్ కింద పారిశుద్ధ కార్మికులు తొమ్మిది మంది విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 7 మంది కి మున్సిపల్ ఖాతా నుంచి వరుసగా జీతం వస్తుండగా ఇద్దరికీ రాకపోవడంతో ఆ ఇద్దరు నర్సింలు, జ్యోతి సోమవారం మున్సిపల్ కార్యాలయం లోకి వెళ్లి పెట్రోల్ బాటిల్ తో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి నిరసనకు దిగారు. మాకు ఎందుకు ఫర్ మెంట్ గా జీతాలు రావడం లేదు అంటూ అధికారులను ప్రశ్నించి భీష్మించి కూర్చున్నారు.

దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కమిషనర్ ను పిలిపించడంతో కార్మికులు కమిషనర్ తో వాగ్వివాదానికి దిగారు. దీంతో కమిషనర్ గత కమిషనర్ మీ ఇద్దరి పేర్లను పొందుపరచలేరని ఇప్పుడు ఏమి చేసినా లాభం లేదని ఈ విషయాన్ని ముందే కార్మికులకు చెప్పడం జరిగిందని అన్నారు కానీ కార్మికులు మాత్రం మాతో ఉన్న ఏడు మందికి ఎలా జీతాలు వస్తున్నాయి మాకు మాత్రం రావడం లేదు అని ఇందులో అధికారుల ప్రమాణం చాలా ఉందని ఆరోపించారు దీంతో కమిషనర్ వారిని సంజాయించి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని ఏదైనా ఉంటే కలెక్టర్కు నివేదిక అందించి న్యాయం చేస్తామని కమిషనర్ విక్రమసింహారెడ్డి మీడియాతో వారితో పేర్కొన్నారు

# ఘనంగా గణనాథుని నిమజ్జనం



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలో 44 గ్రామపంచాయతీ పరిధిలో 209 గణేశ విగ్రహాల నిమజ్జనం కొన్ని నిమజ్జనం వైభవంగా నిర్వహించారు మరికొన్ని మంగళవారం నిమజ్జన వేడుకలు కొనసాగన్నున్నాయి. తొమ్మిది రోజులపాటు లంబోదారుడి నామస్మరణంతో పల్లెలు పట్టణాలు మారుమోగాయి. గణేష్ మండపాల వద్ద పూజలు అన్నప్రసాదాలు పలు ప్రత్యేక కార్యక్రమాలతో అట్టహాసంగా జరిగాయి. 9 రోజులు పూజలు చేసి నిర్వాహకులు వినాయకుడి నిమజ్జనాలకు సిద్ధమైనారు. అధికారులు నిమజ్జనాలకు చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గుండెపుడి గ్రామంలో గణనాధుని నిమజ్జనలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తిని చందిని బండిపై మంగళ వాయిద్యాలు, కోలాటాలు, వాన సంచాల పేలుళ్ల నడుమ ఊరేగింపు నిర్వహించారు. నిర్వాహకులు అన్నదానం తీర్థప్రసాదాలను అందజేశారు. పోలీస్ సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. గణపతి ఉత్సవాలలో లడ్డు పాటలు నిర్వహించగా పలువురు భారీ మొత్తాలు వేచించి సొంతం చేసుకున్నారు. దీంతో కమిటీ సభ్యులు వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు కమిటీ సభ్యులు ఆటపాటలతో గణేష్ ని నిమజ్జనాల లో పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో జీవించాలి





**గోపాలపురం మండలం అక్షర విజేత,** శ్రీ లక్ష్మీ గణపతి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని గోపాలపురం మండల అధ్యక్షుడు రంగల సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలో పలుచోట్ల విగ్నేశ్వరుని ఊరేగింపులు, భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అల్ప స్వరాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. మండలంలోని బీసీ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు, కోరిన కోరికలు తీర్చి, గణపతి, అయిన గణనాధుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ప్రజలందరికీ అవిష్టాలు తొలగి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు తొలగి, ప్రజానీకం గణనాధుని ఊరేగింపు తీన్మార్ బాణసంచా తో యువత డ్యాన్సులతో గ్రామాల ప్రధాన వీధులలో ఊరేగింపులు నిర్వహించారు

# లైంగిక వేధింపులకు పాల్పడిన జానీ మాస్టర్ పలు సెక్షన్ల కింద కేసు నమోదు

**-జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు.. నార్సింగి పోలీస్ స్టేషన్ కు బదిలీ**



**అక్షర విజేత రాజేంద్రనగర్** ప్రముఖ కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ వివాదంలో చిక్కుకున్నాడు. అతను గత కొంతకాలంగా తన మీద లైంగిక వేదింపులకు పాల్పడుతున్నట్లు మరో మహిళా కొరియోగ్రాఫర్ (21) పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు తీసుకున్న రాయ దుర్గం పోలీసులు జానీ మాస్టర్ పై కేసు నమోదు చేశారు. చెన్నై, ముంబై, హైదరాబాద్లో సహా వివిధ నగరాల్లో అవుట్ డోర్ షూటింగ్స్ చేస్తున్నప్పుడు, అలాగే నార్సింగిలోని తన నివాసంలో కూడా జానీ తనపై అనేకసార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని సదరు మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఎఆరు నమోదు చేశారు. తదుపరి విచారణ కోసం నార్సింగి పోలీసులకు కేసును బదిలీ చేశారు. జానీ మాస్టర్ పై ఐపీసీ సెక్షన్ 376 (రేప్), క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం (323)లోని క్లాజ్ (2), (ఎన్) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జానీ మాస్టర్ పై గతంలోనూ ఒకేసు ఉంది 2015లో ఓ కాలేజీలో మహిళపై దాడి చేసిన కేసులో 2019లో మేడ్చల్ కోర్ట్ ఆయనకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది తాజాగా మహిళ పొడవుగాపర్ ఫిర్యాదు మేరకు జానీ మాస్టర్ పై కేసు బుక్ అయింది ప్రస్తుతం జానీ మాస్టర్ పై కేసు నమోదు చేసిన పోలీసులు ఏ క్షణమైన అతనిని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది మరి ఈ సంచలన ఆరోపణలపై జానీ మాస్టర్ ఎలా స్పందిస్తాడో చూడాలి

# గణేష్ నిమర్జనం ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా జరగాలి : -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా 2,975 ,మెదక్ పట్టణంలో 168 గణేష్ విగ్రహాలు నిమజ్జనం విధులలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మెదక్ పట్టణంలో నిమజ్జనానికి 03 క్రేన్లు,(01) జె.సి.బి, 10 మంది గజ ఈతగాళ్లు ఏర్పాటు గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.సోమవారం మెదక్ పట్టణంలోని కొంటూరుచెరువు గణేష్ నిమజ్జన ప్రాంతాల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు.గణనాధుని నవరాత్రులు పూజించిన అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజనం చేయుటకు సోమవారం మధ్యాహ్నం నుండి నిమజ్జనం చేసే క్రమంలో భక్తిశ్రద్ధలతో సాగనంపుటకు భక్తులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.మెదక్ పట్టణం కొంటూరు చెరువు వద్ద బారికేడ్లు,(03) క్రేయిన్లను,01 జెసిబి , 10 మంది గజ ఈతగాలను లైటింగ్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.చెరువులు, కాలువల్లో భారీగా నీరు ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా గజ ఈతగాళ్ళు, ఫైర్సిబ్బందిని అందుబాటులో ఉంచమన్నారు.నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బ్యారికేడ్ లను కూడా ఏర్పాటు చేశమన్నారు.గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనానికి పోలీసు బందోబస్తుతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవా కమిటీ సభ్యులు గణేష్ మండల్ నిర్వాహకులు ప్రజలు సహకరించలని కలెక్టర్ కోరారు శోభాయాత్రలో జాగ్రత్తలు నిమజ్జన సమయంలో భక్తులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి కలెక్టర్ సుదీర్ఘంగా వివరించారు.ఉత్సవ సమితి బాధ్యులు, భక్తులు, పోలీసుల సూచనలు పాటించాలి.శోభాయాత్రలో పూర్తిగా సంయమనం పాటించాలి.యువకులు ఎలాంటి ఉద్వేగాలకు గురవకుండా క్రమపద్ధతి పాటించాలి.విగ్రహాలను మండపం నుంచి వాహనంపైకి చేర్చే సమయాన విద్యుత్ తీగల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి.సెట్టింగుల సమీపంలో బాణాసంచాలు పేల్చకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

### నిమజ్జన సమయంలో తప్పకుండా పాడించవలసిన నియమాలు....

1.నిమజ్జన సమయంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసే క్రేన్లు, తదితర వాటి సమీపంలోకి వెళ్లకూడదు.

2. పోలీసులు, నిమజ్జనం చేసే సదరు నిర్వాహకుల హెచ్చరికలు కాదని భక్తులు నీటిలోకి దిగేందుకు ప్రయత్నం చేయొద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లలోకి దిగకూడదు.

3. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పూర్తిస్థాయిలో సామరస్య పూర్వక వాతావరణం ఉండేలా చూడాలి.

4. నిర్వాహకులు శాంతి, సామరస్యపూర్వకంగాఉండాలి. ప్రధానంగా ఊరేగింపు సమయంలో ఆధ్యాత్మిక చింతన ప్రజ్వరిల్లేలా మన సంస్కృతి, సంప్రదాయాల భక్తి పాటలు, నృత్యాలు, కోలాటాలు పెట్టుకోవాలి.

5. విగ్రహాలను తరలించే వాహనాల కండీషన్ సరిగా ఉండేలా చూడాలి. విగ్రహాలను ఘాట్ల వద్దకు కాకుండా వేరేచోట్లకు తీసుకెళ్లొద్దు. గుంపులుగా, పిల్లలతో రావొద్దు.

6. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసు సిబ్బందికి సహకరించాలి.

7. అపశ్రుతులకు తావు లేకుండా వినాయక నిమజ్జనం సాఫీగా ముగియాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఇ ఇ మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ పి లో పెండింగ్ ఉన్న యాక్టింగ్ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి



అక్షర విజేత రామకృష్ణాపూర్ రామకృష్ణాపూర్ సి హెచ్ పి లో పిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ లింగయ్య పాల్గొన్నారు పిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ మాట్లాడుతూ సి ఎస్ పి లో పెండింగ్ ఉన్న యాక్టింగ్ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని మన్ పవర్ కూడా పెంచాలని ఐ ఈ డి నమ్స్ ప్రకారం మన్ పవర్ ఉండాలని అలాగే సిఎస్పీ లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ గుర్తింపు పత్రం వచ్చిన నాటినుంచి కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ఏఐటీయూసీ యూనియన్ యాజమాన్యంతో మాట్లాడుతామని జరగబోయే జీఎం స్థాయి మీటింగ్లలో కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా మాట్లాడుతామని సి.ఎస్.పి లో పెండింగ్ లో ఉన్న ప్రమోషన్స్ వచ్చేవిధంగా చూస్తామని అలాగే లాభాల బోనస్ ఒకలక్ష రూపాయలు డిమాండ్ పెట్టినట్టు చెప్పారు అలాగే మెరుగైన లాభాల వాటా 35% శాతం ఇవ్వాలని అలాగే రామకృష్ణాపూర్ పట్టణం అభివృద్ధికోసం స్టేడియంలో వాకింగ్ ట్రాక్ రోడ్ క్వార్టర్ మరమత్తులు విధి దిపలా నిర్వహణ మొదలగు వాటిని ఏఐటీయూసీ లెటర్ ప్యాడ్ మీద పెట్టి జి ఎం కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిట్ కమిటీ సభ్యులు సిరాజుద్దీన్ చంద్రు మండల శ్రీనివాస్ శ్రీధర్ రావు కృష్ణస్వామి బంధ్యాలు మల్లమ్మ సామల రాజమౌళి సీఎస్పీ కార్మికులు పాల్గొన్నారు.

# రైతుకే వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

-స్వయంగా రైతు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉండడంతో నిరుపేద రైతులకు న్యాయం జరుగుతుంది

-మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చేందుకు మండల పరిధి రైతులను దృష్టి లో ఉంచుకోవాలి

-కష్ట కాలంలో పార్టీ పట్ల విశ్వాసం, విధేయత ఉన్న వ్యక్తికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

-కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి రైతుకే వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిర్లపాటి రాజశేఖర్ రెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. రైతులు పండించిన పంటకు తూకంలో నష్టం జరుగకుండా చూస్తాడని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వయంగా రైతు చైర్మన్ గా ఉండడంతో నిరుపేద రైతుకు కూడా న్యాయం చేస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఎక్కువగా రైతులు ఉంటారని వారికి కేటాయిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ లో వికారాబాద్ గ్రామీణ, పట్టణ పరిధి రైతులు ఉంటారని అన్నారు. స్వయంగా రైతు కావడంతో అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటాడు. మొదటి ప్రాధాన్యతగా అధిష్ఠానం రైతు వైపే మొగ్గు చూపాలి. మండల పరిధిలోని ప్రతి రైతు వ్యవసాయ ఆధారమే జీవనం కొనసాగిస్తాడు. మండల పరిధిలోని గ్రామాలలో రైతులు ఎక్కువగా ఉంటారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇచ్చేముందు మండల పరిధి రైతులను దృష్టిలో ఉంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం విధేయత కష్టకాలంలో కూడా పార్టీకి అండగా నిలిచిన వ్యక్తికి చైర్మన్ పదవిని ఇవ్వాలి. సామాజిక వర్గానికి వచ్చిన రిజర్వేషన్లను ఆ సామాజిక వర్గానికి కేటాయిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని 21 గ్రామపంచాయతీలలో కార్యకర్తలు నాయకులు వ్యవసాయ ఆధారిత కుటుంబాలేనని గుర్తు చేశారు. రూరల్ పట్టణ పరిధిలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్ని సామాజిక వర్గాల ఏకాభిప్రాయంతో అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని అన్నారు.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి 28 బూతులలో 3 వేలకు పైగా మెజారిటీ లభించిందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోనే అత్యధిక మెజారిటీ వికారాబాద్ మండల పరిధిలో నుండి వచ్చినందున వికారాబాద్ మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులకు మొదటి ప్రాధాన్యతగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ మండల పరిధి నుండి ఎమ్మెల్యే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు అత్యధిక మెజారిటీ ఇవ్వడంతో ప్రత్యేక దృష్టి ఉంటుందని ఎలాంటి సందేహం లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులు మండలంపై ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోవు ఏ ఎన్నికల్లోనైనా ఎమ్మెల్యే, శాసనసభాపతి ఆశీస్సులతో అనునిత్యం కష్టపడి కృషి చేస్తామని వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాటాని వార్షికోత్సవ దినంగా నిర్వహిస్తున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర పార్టీ సిపిఎం పార్టీ జాతీయ నాయకుడు మల్లారెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: తెలంగాణలో తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమాన్ని దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం మూడు సంవత్సరాల పాటు కొనసాగిందని సిపిఎం జాతీయ నాయకుడు మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా( మార్క్సిస్ట్) నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ విలీన దినోత్సవ వార్షికోత్సవాల సందర్భంగా ఆయన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన సందర్భంగా ఈ దినాన్ని 17 సెప్టెంబర్ ను కొంతమంది విమోచన దినముగా, కొంతమంది విద్రోహ దినముగా, కొంతమంది విముక్తి దినముగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కానీ ఆ దినాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) మాత్రం విలీన దినముగా భావించి వార్షికోత్సవాలు జరుపుతుందని ఆయన తెలిపారు. అది నిజానికి విలీనమైన రోజు మాత్రమే, కానీ రెండు జాతుల మధ్యనో, రెండు కులాల మధ్యలో జరిగిన పోరాటం కాదని, నిజాం వైపు హిందువులు ఉన్నారు, ఉద్యమకారుల వైపు ముస్లింలు ఉన్నారు, అయినా కూడా నైజాం పాలను జవహర్లాల్ నెహ్రూ సైన్యం తొలగించిన కూడా, నిజాము ఇక్కడ నుంచి వెళ్ళిపోవాలి లేదంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలి కానీ నిజాంనే మూడు సంవత్సరాల పాటు రాజుగా కొనసాగించగా ఈ మూడు సంవత్సరాలు కూడా తెలంగాణ సాయుధ రైతులు పోరాటం కొనసాగించరని ఆయన తెలిపారు. ఇది భూమి కోసం భుక్తి కోసం జరిగిన పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో రాయదగ్గ పోరాటమని తెలిపారు. ఈ పోరాటాన్ని 1951 లో జన్మించిన జన సంఘం అనే జన సమితి బిజెపి పేరుతో పురుడు పోసుకున్న పార్టీ తెలంగాణ విలీన దినాన్ని విమోచన దినముగా సెప్టెంబర్ 17ను జరుపుకుంటున్నారని, కాబట్టి ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ దినాన్ని విలీన దినముగా మాత్రమే జరుపుకోవాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు, సిపిఎం కార్యవర్గ సభ్యులు బీరం మల్లేశం, సాయిలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంభం శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర విజేత, మరికల్ నారాయణపేట జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు నారాయణపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మరికల్ మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.మోహన్ రెడ్డి కుంభం శివకుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలతో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అమరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం.

- ఆర్య వైశ్య వినాయక ఉత్సవ కమిటీ మరికల్





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని మరికల్ ఆర్య వైశ్య వినాయక ఉత్సవ కమిటీ వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు స్థాపన మొదటి రోజు నుండి కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో, పూజా కార్యక్రమం నిర్వహించారూ,అదే విదంగా లడ్డు, 13వేలకు గాను వైడి గుప్తా దక్కించుకున్నారు,కలశం,పండ్లు, 2000 కు గా కండువా 800 కు వేలంలో దక్కించుకున్న వారికి, శాలువతో సన్మానించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షులు పూరి గణేష్, ప్రధాన కార్యదర్శి ఇల్లూరి రమేష్ ,కోశాధికారి గుబ్బ శివకుమార్, రమేష్, అప్పంపల్లి వెంకటేష్, యాదగిరి ,పాండు, శేషాద్రి, బాలస్వామి,పురి రాజు, నరేష్, భీమేష్, మధు, స్త్రీలు యువతీ యువకులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు,

# ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు 2024- 25 వివిధ క్రీడఅంశములో విద్యార్థిల క్రీడా ప్రతిమ ఎంపిక తాండూర్ జోనల్ సెక్రెటరీ జె, అంబదాస్



అక్షర విజేత, తాండూరు తాండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో తాండూర్ జోనల్ పరిధిలో గల తాండూర్, యాలాల్, బషీరాబాద్, మండలాలకు చెందిన విద్యార్థులకు 2024- 25 విద్యా సంవత్సరం గాను వివిధ క్రీడాంశములలో క్రీడాకారులను ఎంపిక ప్రక్రియను తేదీ 18.09. 2024 నుండి28.09.2024 వరకు నిర్వహించినట్లు తాండూర్ జోన్ జోనల్ సెక్రెటరీ జె అంబదాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇట్టి ఎంపిక ప్రక్రియలో పాల్గొను క్రీడాకారులు వయసు ధృవీకరణ తరగతి ధ్రువీకరణకై బోనఫైడ్ సర్టిఫికెట్లు తప్పకుండా సమర్పించవలెను 14 సంవత్సరాలలోపు విద్యార్థులు తేదీ 01.01. 2011 మరియు 17 సంవత్సరాల లోపు విద్యార్థులు01.01.2008 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులు. అండర్14 మరియు అండర్ 17 విభాగంలో ఈ క్రింది తేదీల్లో మరియు క్రీడాంశాల వారిగా పాల్గొనాలి తేదీ 18.09. 2024 రోజు యు -17 బాల బాలికలకు క్రికెట్,19.09.2024రోజు యు -14బాల బాలికలకు క్రికెట్, తాండూర్ మండలం మల్ రెడ్డి పల్లిల్లో గల హనుమాన్ ఫంక్షన్ హాల్ ప్రక్కనగల క్రికెట్ కోచింగ్ అకాడమీ తాండూర్ నందు ఎంపిక ప్రక్రియనిర్వహించబడును.

తేదీ 20.09.2024 రోజున యు-14 బాల బాలికల ఖో-ఖో,21. 09.2024 రోజున యు-17 బాల బాలికల ఖో -ఖో, తేదీ23. 09.2024 రోజు యు -14 బాల బాలికల వాలీబాల్ సెలక్షన్, తేదీ 24. 09. 2024 రోజు యు -14 బాల బాలికల కబడ్డి,25.09.2024రోజు యు -17 బాల బాలికల కబడ్డి,26.09.2024రోజు 100మీ, 200మీ, 400 మీ,600మీ,పరుగు మరియు షాట్ పుట్, జావెలిన్, మరియు డిస్కస్ త్రో తేదీ 27,09,2024 రోజున 800మీ,1500మీ,మరియు3000మీ, పరుగు మరియు లాంగ్ జంప్ హైజంప్ మరియు త్రిపుజంప్ యు -14 మరియు యు -17 బాల బాలికలకు జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల బషీరాబాద్ నందు క్రీడాంశాల వారిగా ఎంపికలు జరుగును, కబడ్డి మరియు ఖో-ఖో క్రీడాంశాలో టోర్నమెంట్ కూడా నిర్వహించబడును కావున పాల్గొను పాఠశాలలు తేదీ 18 09 2024 సాయంత్రం 5 గంటల లోపు ఎంట్రీలను జోనల్ సెక్రెటరీ జె అంబదాస్ కు సంప్రదించగలరని తెలిపారు ఫోన్ నెంబర్ 9618987442.

# గణేష్ శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



అక్షరవిజేత, దేవరకొండ దేవరకొండ నియోజకవర్గం లో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను దర్శించుకొని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను దర్శించుకొని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. పాడిపంటలు,సిరిసంపదలతో ప్రజలు సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమన్ వాడ వినాయక నిమజ్జనం

**-ఒక లక్ష 50 వేల రూపాయలకు లడ్డు దక్కించుకున్న బెల గొంది వీరన్న.**



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని మరికల్ ఆర్య వైశ్య వినాయక ఉత్సవ కమిటీ వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు స్థాపన మొదటి రోజు నుండి కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో, పూజా కార్యక్రమం నిర్వహించారూ,అదే విదంగా లడ్డు వేలం పాటలో, మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగొంది వీరన్న ఒక లక్ష 50 వేలకు గాను హనుమాన్ వాడ వినాయక లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు. వేలంపాటలో దక్కించుకున్న బెల గొంది వీరన్న కు హనుమాన్ వాడ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, స్త్రీలు యువతీ,యువకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు,

# మంచినీటి సౌకర్య కల్పించిన కిసాన్ పరివార్ అధినేత



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో దళిత కాలనీకి విరాళం అందించిన కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ సీఈఓ డాక్టర్ వివేక్ మానవత్వం చాటుకున్నారు ఎన్నో ఏళ్ల ఆరాటం నేడు కిసాన్ పరివార్ ఆధ్వర్యంలో ఫలితం దక్కిందని ఎడ్జెర్ల ప్రజల దాహం తీర్చారు.సహాయ అందించిన కిసాన్ పరివార్ సంస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం కాలనీవాసులు అభినందించారు.

# ఘనంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు

**- ఆటపాటలతో నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు**



అక్షర విజేత మరిపెడ:- నవరాత్రులు మండపంలో గణనాథుని తలుచుకొని ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ పూల బజార్ సునార్ సంఘం గణేష్ కమిటీ నిర్వాహకుల ఆధ్వరంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాధుని లడ్డు వేలం పాటలో మునవర్ దేవి వీరన్న కుటుంబ సభ్యులు 18016/ రూపాయలతో లడ్డు ను దక్కించుకున్నారు.తునగర్ విజయ్ చిన్న లడ్డును,హుండీ ను ప్రేమ్ వేలం పాటలో దక్కించుకోగా కమిటీ నిర్వాహకులు శాలువాతో సత్కరించి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుందని విఘ్నాలు తొలగి చేసే ప్రతి వ్యాపారం, పనులలో విజయం సాధిస్తారన్నారు. నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసిన విగ్నేశ్వరుని లడ్డు ప్రసాదం అందుకోవడం అదృష్టంగా భావించుకోవాలన్నారు.మహిళల కోలాటం ఎంతో చూడ ముచ్చటగా ఉండి అందరిని ఆకట్టుకున్నారు. గణనాధుని గంగమ్మ ఒడికి చేర్చడానికి డప్పు సప్పులతో నవృత్యాలతో,తీన్మార్ స్టెప్పులేసి చిన్నపిల్లలు సైతం విఘ్నేశ్వరునిపై భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో విగ్రహ దాత మౌర్య రమేష్,ఆడానియా లాల్ సింగ్,మాలి గోపాల్ సింగ్,మునవర్ వీరన్న,మౌర్య శ్రీను,మౌర్య సతీష్,ఆడానియా ప్రేమ్,ఆడానియా ముకేష్,మాలి పుల్ సింగ్,మునవర్ సింకిందర్,భూక్య రవి,బాధవత్ శ్రీనివాస్,తునగర్ సురేష్,మునవర్ రాజేష్,సహదేవుడా నగేష్,మునవర్ అనిల్,సునీల్,మౌర్య రవి,యూత్ రాజేష్,గణేష్,రాకేష్, కాలనీవాసులు,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో
లడ్డు వేలం పాటలో పెండ్లిమడుగు మొదటి లడ్డు శ్రీహరి 60 వేలకు రెండవ లడ్డు ముక్కు శివకుమార్ 10 వేల రూపాయలకు . మూడవ లడ్డు ముక్కు అరుణ్ కుమార్ అన్నమయ్య. 7500 కు. నాల్గవ లడ్డు వెంకటేష్ అలంపల్లి ఐదువేల రూపాయలుకు వేలం పాటలో వినాయకుడి లడ్లను కైవసం చేసుకున్నారు. నవోదయ యువజన సంఘం సంఘ సభ్యులు వినాయక నిమర్జనాన్ని డీజే లతో ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు యువకులు పెద్దలు డీజే సౌండ్ దగ్గర ఎంతో సంతోషంగా డాన్సులు చేస్తూ వినాయకుడిని నిమజ్జనం చేయడానికి బయలుదేరారు. గ్రామంలో ప్రతి ఇంటికి వినాయకుడి పలహారం పంచుతూ ఆనందంగా సాగనంపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. నవోదయ యువజన సంఘం అధ్యక్షులు ముక్కు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్పల్లి ఆనంద్, ఆలూరి అనంతయ్య (చిట్టి), డీలర్ శ్రీనివాస్ ,ముక్కు నర్సింగరావు, బహుగుణ, బట్ట అనంతయ్య, గడ్డం రాజేందర్, గొర్రె చంద్రశేఖర్, గడ్డం ప్రవీణ్ కుమార్, ముక్కు కుమార్, దేవరంపల్లి సందీప్, ప్రదీప్, సనుగుముల వెంకటయ్య, నాకిడి. అశోక్ ప్రవీణ్, గొర్రె అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణనాథుని నిమజ్జనం



అక్షర విజేత రామకృష్ణాపూర్ రామకృష్ణాపూర్ పట్టణంలో వాడ వాడల వినాయకచవితి పండుగ నాడు ప్రతిష్టాపన జరిగి తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణనాథులను పట్టణంలో పదవ రోజు నిమజ్జనానికి తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ ఎస్.ఐ జి.రాజశేఖర్ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 81 విగ్రహాలను వాడ వాడల వివిధ కూడళ్లలో ప్రతిష్టించారు. నిమజ్జనానికి గణనాథులను వాహనాలపై ఎక్కించి డప్పు చప్పులతో మహిళలు పెద్ద ఎత్తున కోలాటంతో యువకులు బాణసంచా పేలుస్తూ, రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ఊరేగింపుగా ముందుకు కదిలారు. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ యువకులు కేరింతలతో నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాధులకు గణేష్ శోభాయాత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బి.జోన్ రాజీవ్ చౌక్ నందు గణనాధులకు స్వాగతం పలికే గణేష్ శోభాయాత్ర వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, అన్ని కుల సంఘాలు, అన్ని మతాల వాళ్ళు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అర్కతల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**-ఆట పాటలతో డీజే సౌండ్లతో ఘనంగా నిమర్జనం**

**ఉత్సవాన్ని నిర్వహించిన యువకులు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలంలోని ఆర్కతల గ్రామంలో బొజ్జ గణపయ్య నిమజ్జన మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ మాట్లాడుతూ అర్కతల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడం జరిగిందని పిల్లలు యువకులు, పెద్దలు మహిళలు ఆడపడుచులు ఈ సంబరాలలో పాల్గొని నిమజ్జనాన్ని ఆటపాటలతో గ్రామంలో వాడ వాడ గల్లి గల్లి తిరుగుతూ ఎంతో సంబరంగా జరుపుకోవడం జరిగిందని మొదటగా యువకులు పాల్గొని ఈ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ప్రతిసారి ఇలాగే వినాయకుడి మండపంలో తొమ్మిది రోజులు ఘనంగా వినాయకుడు పూజలు అందుకొని గ్రామ ప్రజలందరూ సస్యశ్యామలంగా సుఖసంతోషాలతో ఉంటూ ప్రజలందరూ ఉండాలని పేర్కొన్నారు. వచ్చే వినాయక పండగ వరకు గ్రామంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కే అంజయ్య కె నాగేషు టి విజయేందర్ పి చంటి కె సాయి టి సాయి టి యాదగిరి టి నవీన్ టి నరేందర్ కే మహేష్ పి శ్రీకాంత్ పి రాఘవేందర్ టి శివ టి శ్రీకాంత్ టి శ్రీనివాస్ బి ప్రేమ్ కుమార్ కె తుకారాం బి అశ్విని కె విహారి కె సాయికుమార్ టి శ్రీహరి విక్షపతి బి అంజయ్య వి ధనరాజ్ టి పవన్ టి సన్నీ టి శివ కె మహేష్ పి తిరుపతి మహేందర్ టి శ్రీహరి కె ప్రవీణ్ టి సురేష్ టి శ్రీనివాస్ బి బాలరాజ్ బి కే శివ గ్రామ పెద్దలు తదితరులు యొక్క సంబరాలు పాల్గొని ఘనంగా నిమర్జనం చేయడం జరిగిందని పేర్కొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com